


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 3, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-

# రూ.550కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అక్షర విజేత,వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో రూ.550 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు.పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం,మండలాల్లో రూ.40కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, నూతన ప్రభుత్వ ఆసుపత్రి భావన నిర్మాణానికి రూ.203.95 కోట్లతో,నూతన ఐటీ టవర్ భవన నిర్మాణానికి 22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ.47.50 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, 30 పడకల ఆస్పత్రి భావనము (పెబ్బేర్) నిర్మాణపు పనులకు


-మిగతా2లో



# టన్నెల్‌లో కన్నీళ్లు

- ఎనిమిది మంది ఆనవాళ్లు గుర్తింపు
- మట్టి దిబ్బ కింద నలుగురు.. టన్నెల్ బోరింగ్ మిషన్ కింద మరో నలుగురు!
- జీపీఆర్ పరికరం సహాయంతో ఐదు లోకేషన్లలో మెత్తటి వస్తువులు
- ఆదివారం నలుగురి వెలికితీత
- సోమవారం వరకు మరో నలుగురు..
- చనిపోయి ఉండొచ్చు!
- అధికారికంగా ప్రకటించని ప్రభుత్వం
- టన్నెల్ బయట అంబులెన్స్‌లు
- బాధిత కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు
- నిద్రాహారాలు మాని 300 మందికిపైగా సహాయక చర్యలు
- ఆనవాళ్లు కనిపించిన చోట తవ్వకాలు : మంత్రి జూపల్లి

వివరాలు 2లో..



# మేనల్లుడిని పార్టీ బాధ్యతల నుండి తొలగించిన మాయావతి



అక్షర విజేత, హైదరాబాద్:

బీఎస్పీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. పార్టీలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా అధినేత్రి మాయావతి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను బీఎస్పీలోని అన్ని పదవుల నుంచి తొలగించారు. అంతేకాదు సోదరుడు ఆనంద్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. బీఎస్పీ జాతీయ కోఆర్డినేటర్‌గా ఆనంద్ నియమిస్తూ మాయావతి ప్రకటించారు. ఆకాష్ తండ్రినే ఆనంద్. ప్రస్తుతం ఆయన పార్టీ ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఆనంద్‌తోపాటు ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ రామ్‌జీ గౌతమ్‌ను కొత్త జాతీయ స్థాయి సమన్వయకర్తలుగా నియమించారు.



# ప్రజా ప్రభుత్వంలోనే కళలకు అధిక ప్రోత్సాహం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఎల్బీ స్టేడియంలో నేడు నిర్వహించిన భక్త రామదాసు జయంతి వేడుకల
- నంది అవార్డులకు గద్దర్ పేరు పెట్టామని.. ఉగాది పండుగ నుంచి ఇవ్వబోతున్నట్లు స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

# ఘోర ప్రమాదం..37 మంది దుర్మరణం


వివరాలు 2లో..



# సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా

- సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఇంకెప్పుడు ప్రారంభిస్తారు
- క్వింటాల్‌కు రూ. వెయ్యికి పైగానే రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నారు
- బిఆర్ఎస్ హయంలో నూనె పంటలకు ప్రోత్సాహం కాంగ్రెస్ పాలనలో తిరోగమనం

వివరాలు 3లో..





# రెండున్నరేండ్లలో మామునూరు విమానాశ్రయం పూర్తి

**కేంద్రమంత్రులు కే రామ్మోహన్‌నాయుడు, జీ కిషన్‌రెడ్డి**

అక్షర విజేత, హైదరాబాద్:

చారిత్రాత్మకమైన ఓరుగల్లు పట్టణానికి విమాన సేవలను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కేంద్ర విమనాయాన శాఖ మంత్రి కే రామ్మోహన్‌నాయుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి తెలిపారు. దీనికోసం మామునూరు (వరంగల్) విమానాశ్రయాన్ని భూసేకరణ పూర్తయిన రెండున్నరేండ్లలో పూర్తిచేస్తామని చెప్పారు. ఆదివారంనాడిక్కడి కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో వరంగల్ ఎయిర్‌పోర్టు ఆసియాలోనే అతిపెద్దదిగా ఉండేదనీ, 1981 వరకూ అక్కడ ఏదో ఒక కార్యకలాపాలు జరుగుతూ ఉండేవన్నారు. దేశానికి నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక పౌర విమానయాన రంగంలో విప్లవం మొదలైందనీ

# ఘోర ప్రమాదం.. 37 మంది దుర్మరణం

అక్షర విజేత, హైదరాబాద్:

బొలీవియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బస్సులు ఢీకొన్న ఘటనలో 37 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 39 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను దగ్గరలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. బస్సులలో ఒకటి ఎదురుగా ఉన్న లేన్ లోకి దూసుకెళ్లడం వల్లే ఎదురుగా ఉన్న బస్సు ఢీకొందని అధికారులు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఉప్పునీటి మైదానం అయిన సాలార్ డి ఉయునికి ప్రవేశ ద్వారంగా పిలువబడే ఉయుని ప్రతి సంవత్సరం వేలాది మంది పర్యాటకులను ఆకర్షిస్తుంది. పోటోసి డిపార్ట్‌మెంటల్ పోలీస్ కమాండ్ ప్రతినిధి మరణాలను ధృవీకరించారు. "ఈ ఘోర ప్రమాదం ఫలితంగా, ఉయుని పట్టణంలోని నాలుగు ఆసుపత్రులలో 39 మంది క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారు" అని ప్రతినిధి తెలిపారు.

# ఉత్తరాఖండ్‌లో మంచుచరియలు విరిగి పడిన ఘటన.. ఏడుగురు మృతి

అక్షర విజేత, హైదరాబాద్:



ఉత్తరాఖండ్‌లో మంచు చరియలు విరిగిపడి పలువురు మంచు కింద చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. మంచు కింద చిక్కుకుపోయిన వారిని రక్షించడానికి రెస్క్యూ టీం సహాయక చర్యలు ముమ్మరం చేసింది. ఇప్పటి వరకు 47 మందిని రక్షించగా మృతుల సంఖ్య ఏడుగురికి చేరుకుంది. దాదాపు ఏడు అడుగుల మేర మంచు పేరుకుపోవడంతో సహాయక చర్యలకు ఇబ్బందులు కలుగుతున్నాయి.

# రూ.550కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రూ. 11.20 కోట్లు, శ్రీరంగాపూర్ ఆలయానికి పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు 1.5 కోట్లు, వనపర్తి నియోజకవర్గంలో గిరిజన ఆవాసాల అభివృద్ధి పనులకు రూ. 22.67 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్య మంత్రి శంకుస్థాపనలు చేశారు. దీనితోపాటు కాసిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సమగ్ర సర్వే పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, జిల్లా ఇన్చార్జి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,వనపర్తి శాసన సభ్యులు తుడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, వివిధ శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికిన నేతలు



పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు సీఎం. రేవంత్ రెడ్డి హెలిప్యాడ్ లో వనపర్తికి చేరుకున్నారు. ఈసందర్భంగా మంత్రి. జూపల్లి కృష్ణా రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. చిన్నా రెడ్డి, ఎమ్మెల్యే. మేఘా రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి తను అద్దెకు ఉంటూ చదువుకున్న పార్వతమ్మ ఇంటికి చేరుకొని ఆప్యాయంగా పలకరించారు. సీఎం హోదాలో మొదటి సారి రేవంత్ రెడ్డి వనపర్తికి రావడంతో ఆయన అభిమానులు, మిత్రులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.


# రెండున్నరేండ్లలో మామునూరు విమానాశ్రయం పూర్తి

, చిన్న చిన్న నగరాలకు విమానాశ్రయాలు మంజూరు అయ్యాయని తెలిపారు. గడచిన పదేండ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 150కి పెరిగిందని చెప్పారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు 2,800 మీటర్ల రన్ వే అవసరమనీ, 280 ఎకరాలు అదనంగా భూసేకరణ చేయాల్సి ఉంటుందని కేంద్రం నుంచి ప్రతిపాదనలు పంపామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేస్తే విమానాశ్రయం పనులు వేగవంతం అవుతాయనీ, శంషాబాద్ విమానాశ్రయం నుంచి నిరభ్యంతర పత్రానికి (ఎన్ఓసీ) కూడా క్లియరెన్స్ ఇచ్చామన్నారు. భద్రాద్రి విమానాశ్రయం విషయంలో గతంలో ఒక స్థలాన్ని ప్రతిపాదించారనీ, కానీ అది అనువుగా లేకపోవడంతో, మరో స్థలాన్ని ప్రతిపాదించారని తెలిపారు. దానిపై ఫీజిబులిటీని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. విమానాశ్రయం ఏర్పాటు వల్ల వరంగల్‌లో టెక్స్‌టైల్స్, విద్యారంగానికి అపారమైన అవకాశాలు లభిస్తాయని చెప్పారు. వరంగల్ విమానాశ్రయాన్ని ఉడాన్ స్కీమ్‌తో అనుసంధానం చేస్తూ, కమర్షియల్ ఆపరేషన్స్‌కు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో వరంగల్, భద్రాచలం, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి ద్వితీయశ్రేణి నగరాల్లో విమాన సదుపాయాలను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తుందనీ, దీనివల్ల పర్యాటకం, వాణిజ్యం అనుసంధానమవుతాయని వివరించారు.

# టన్నెల్‌లో కన్నీళ్లు

- ఎనిమిది మంది ఆనవాళ్లు గుర్తింపు
- మట్టి దిబ్బ కింద నలుగురు.. టన్నెల్ బోరింగ్ మిషన్ కింద మరో నలుగురు!
- జీపీఆర్ పరికరం సహాయంతో ఐదు లోకేషన్లలో మెత్తటి వస్తువులు
- ఆదివారం నలుగురి వెలికితీత
- సోమవారం వరకు మరో నలుగురు..
- చనిపోయి ఉండొచ్చు!
- అధికారికంగా ప్రకటించని ప్రభుత్వం
- టన్నెల్ బయట అంబులెన్స్‌లు
- బాధిత కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు
- నిద్రాహారాలు మాని 300 మందికిపైగా సహాయక చర్యలు
- ఆనవాళ్లు కనిపించిన చోట తవ్వకాలు : మంత్రి జూపల్లి

అక్షర విజేత, హైదరాబాద్:



ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో ఎట్టకేలకు ఆ ఎనిమిది మంది ఆనవాళ్లు తెలిశాయి. అయితే, వారిని బయటకు తీసుకురావడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. టన్నెల్‌లో మనుషులు ఉన్నట్టు ఆనవాళ్లు కన్పించిన చోట తవ్వకాలు జరుపుతున్నట్టు తెలిపారు. గల్లంతైన వారి ఆచూకీ గుర్తింపులో పురోగతి ఉందని, ఇప్పటికే నలుగురు ఆచూకీ లభించిందని, వారిని ఆదివారం రాత్రి వరకు బయటకు తీసుకొచ్చే అవకాశం ఉందని తెలిపారు.

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో 5-8 మీటర్ల మట్టిదిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు ఉన్నట్టు స్కానింగ్‌లో కన్పించాయని, మరో నలుగురు టీబీఎం మిషన్ సమీపంలో ఉండే అవకాశం ఉందని మంత్రి జూపల్లి అన్నారు. మిషన్‌ను కట్ చేసి తునకలు బయటకు పంపుతున్నామని తెలిపారు. ఇది పూర్తయితే మిగతా నలుగురి ఆచూకీ లభించే అవకాశాలున్నాయన్నారు. సోమవారం వరకు మిగతా వారిని తీసుకురావడం జరుగుతుందన్నారు.

లేకపోతే మరికొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. పేరుకుపోయిన మట్టిని తవ్వి బయటకు పంపుతున్నామని, లోపల ఎంత ప్రమాదకరంగా ఉంటుందో అక్కడికి వెళ్తే తెలుస్తుందని అన్నారు. కాళేశ్వరంలో 200 కిలోమీటర్ల సొరంగం తవ్వామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అంటున్నారు.. మరి పదేండ్లలో ఎస్ఎల్‌బీసీలో 20 కిలోమీటర్ల టన్నెల్ ఎందుకు తవ్వలేదని ప్రశ్నించారు. గత పదేండ్లలోనే దీన్ని పూర్తి చేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదేమో అని అన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కార్మిక కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిందిపోయి ప్రతిపక్షాలు మరింత దిగజారుడుగా మాట్లాడటం భావ్యం కాదన్నారు. కార్మికులను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని చెప్పడం సరికాదన్నారు. మూడు షిఫ్టులలో 300 మందికి పైగా తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని సహాయక పనులు చేస్తున్నారని, మరికొందరు ప్రమాదంలో చిక్కుకోకూడదనే జాగ్రత్తగా ముందుకెళు_న్నామని చెప్పారు.

**ఆపరేషన్‌కు తెర..**

టన్నెల్‌లో ఎనిమిది రోజులుగా రెస్క్యూ టీంల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కొలిక్కి వచ్చింది. గత శనివారం ఉదయం 8.30 గంటలకు జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది సొరంగంలో చిక్కుకున్నారు. ఎన్‌డీఆర్ఎఫ్, సౌత్‌సంటర్ రైల్వే, ఆర్మీ, హైడ్రా, ర్యాట్ మైనర్స్, ఎల్అండ్‌టీ, నవయుగ, అమెరికా రాబిన్ కంపెనీల బృందాలు షిఫ్టులలో సుమారు 300 మందికిపైగా తీవ్రంగా శ్రమించి ఆపరేషన్ చేపట్టారు. 14 కిలోమీటర్ల సొరంగంలో రెస్క్యూ టీంలు 13.50 కిలోమీటర్ల వరకు పోయాయి. ఆ తర్వాత నల్లమల గుట్టల నుంచి వచ్చే నీరు, మట్టి పేరుకుపోవడంతో మరో అర కిలోమీటరు ముందుకు పోవడం కష్టంగా మారింది. అక్కడే 9.2 మీటర్ల వెడల్పు ఉన్న టన్నెల్‌లో ఐదున్నర అడుగుల ఎత్తులో బురద, మట్టి పేరుకున్నది. టీబీఎం మిషన్‌తో గ్యాస్ కట్టర్లతో తునకలు చేసి పైపులతోపాటు ఇతర సామగ్రిని బయటకు పంపారు. అయితే శుక్ర, శనివారం సాయంత్రానికి జీపీఆర్ మిషన్ పరికరంతో స్కానింగ్ చేయగా.. ఘటనా స్థలంలో ఎన్‌జీఆర్ఐ నిపుణులు డీ కోడ్ చేశారు. రేడియో తరంగాల ద్వారా భూగర్భంలోని వస్తువుల అవశేషాలను ఇది గుర్తించింది. టీబీఎంతోపాటు ఇతర ప్రదేశాల్లో మనిషి ఆనవాళ్లు కనిపించినట్టు సహాయక బృందాలు తెలిపాయి.

సొరంగం చివర మిషన్ ఉన్న ప్రాంతంలో నీరు ఉబికి వస్తోంది. దీంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. అయినా సిబ్బంది శ్రమటోడ్చి బురదను తీస్తూ.. నీటిని బయటకు పంపిస్తూ కార్మికులను బయటకు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. అయితే, 14 కిలోమీటర్ల సొరంగంలో ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకోవడమే సాహసం అని చెప్పొచ్చు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించడం పట్ల ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. అయితే, గల్లంతైన వారిలో గుర్తించిన నలుగురిని ఆదివారం బయటకు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచారు. మరో నలుగురిని ఆదివారం రాత్రి లేదా సోమవారానికి బయటకు తీసుకొస్తామని అంటున్నారు. ఇందులో అందరూ చనిపోయి ఉంటారని అంటున్నారు. అధికారికంగా బయటకు చెప్పకున్నా.. అనధికారికంగా బాధిత కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేసినట్టు తెలుస్తోంది. టన్నెల్ బయట కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి.

**సొరంగంలో చిక్కుకున్న కార్మికుల వివరాలు**

ఉత్తరప్రదేశ్‌కు చెందిన పీఇ మనోజ్‌కుమార్(50). ఇతను 16 ఏండ్లుగా వివిధ ప్రదేశాల్లో సొరంగం పనులు చేశారు. అదే రాష్ట్రానికి చెందిన ఎఫ్ఇ శ్రీనివాస్(40) వీరు సొరంగం పనుల్లో నిష్ణాతులు. వీరు సొరంగం పనుల్లో ఇంజినీయర్లుగా పనిచేస్తున్నారు. జార?ండ్‌కు చెందిన సందీప్ సాహు, జటాక్స్ సంతోష్ సాహు, అనూజ్‌సాహు, సన్నీ సింగ్, గురుప్రీత్ సింగ్ (మరొకరి పేరు తెలియాల్సి ఉంది) ప్రమాదంలో చిక్కుకుని బురదలో కూరుకుపోయారు.

సమగ్ర న్యాయ విచారణ జరిపించాలి

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోయినట్టు తెలుస్తోంది. దీనిపట్ల ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలి. పనులు చేస్తున్న సమయంలో ముందస్తు జాగ్రతలు తీసుకుంటే ఇటువంటి ప్రమాదాలు జరిగేవికావు. ఆపరేషన్ పూర్తి చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలి. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కంపెనీ యాజమాన్యాలు పరిహారం చెల్లించాలి.

# ప్రజా ప్రభుత్వంలోనే కళలకు అధిక ప్రోత్సాహం

అక్షర విజేత, హైదరాబాద్:

కళలను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దశాబ్ద కాలంగా గత ప్రభుత్వం కళాకారులకు నంది అవార్డులు ఇవ్వలేదని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం రాగానే సినిమా కళాకారులను ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నేడు నిర్వహించిన భక్త రామదాసు జయంతి వేడుకలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఈ క్రమంలోనే నంది అవార్డులకు గద్దర్ పేరు పెట్టామని.. ఈ వార్డులను ఉగాది పండుగ నుంచి ఇవ్వబోతున్నట్లు స్పష్టం చేశారు. నాటక పోటీలను నిర్వహించి కళాకారులకు అవార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు.

సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల మాట్లాడుతూ , తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నట్లుగానే ఆధ్యాత్మికంగా కూడా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. సీఎం సూచనల మేరకు భక్త రామదాసు 392వ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఈ భక్త రామదాసు జయంతి ఉత్సవాల కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 26 సంగీత గాన బృందాలు తమ పేర్లను నమోదు చేసుకోవడంతో పాటు 600 మందికి పైగా సంగీత కళాకారులు పాల్గొన్నారని వివరించారు. ఈ కార్ర్యమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క తదితరులు పాల్గొన్నారు



# సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా

**సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఇంకెప్పుడు ప్రారంభిస్తారు**

**క్వింటాల్ కు రూ. వెయ్యికి పైగానే రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నారు**

**బిఆర్ఎస్ హయంలో నూనె పంటలకు ప్రోత్సాహం కాంగ్రెస్ పాలనలో తిరోగమనం**

**ఎన్నికల కోడ్ తో ముడిపెట్టకుండా.. తక్షణమే సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను తెరిచేలా అదేశాలివ్వండి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసిన మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**

అక్షర విజేత సిద్ధిపేట

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి రైతులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడం జరిగింది. సమయానికి రైతుబంధు తో పాటు సబ్సిడీలు అందజేసి నూనె గింజల పంటలను సాగు చేసేలా ప్రోత్సాహం కల్పించాము. సాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాము. నాటి ప్రణాళికా బద్ధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున నూనె పంటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పొద్దుతిరుగుడు సన్ ఫ్లవర్ పంట కోతకు వచ్చింది. సన్ ఫ్లవర్ గింజలను విక్రయించడానికి ఇప్పటిదాకా రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉంది. దీనివల్ల రైతులు రూ. 5,500 నుండి రూ. 6000 వరకు దళారులకు క్వింటాల్ చొప్పున విక్రయిస్తున్న పరిస్థితి దాపురించింది. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నాఫెడ్ ద్వారా సన్ ఫ్లవర్ నూనె గింజలకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేశాము. ఈ సారి కూడా రూ. 7280 మద్దతు ధరను నాఫెడ్ ప్రకటించింది. కానీ ఇప్పటిదాకా కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దళారులకు విక్రయించడం వల్ల క్వింటాల్ కు రూ. 1000 నుండి రూ. 2000 వరకు నష్టాన్ని చవిచూడాల్సిన దుస్థితి



రైతులకు కలిగింది. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా సన్ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతుల పక్షాన నేను డిమాండ్ చేస్తున్నాను.

మీ అలసత్వం కారణంగా తెలంగాణ వ్యవసాయం తిరో గమన దిశలో పయనిస్తున్నది. నూనె పంటలు వేయాలంటేనే రైతులు ఆందోళన చెందే పరిస్థితులను మీరు కల్పిస్తున్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరవండి. క్షేత్రస్థాయిలో సన్ఫ్లవర్ గింజలు పండించిన రైతుల కష్టాలను తొంగి చూడండి.రేపటి నుండే రాష్ట్రమంతటా సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే లా ఆదేశించండి. ఎన్నికల కోడ్ తో రైతుల కష్టాలకు ముడి పెట్టకుండా ఒక ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## నూతన వధూవరులను రాజు,గీతను ఆశీర్వదించిన రాష్ట్ర చైర్మన్ బొజ్జ యాదగిరి



అక్షర విజేత సిద్ధిపేట

ఆదివారం రోజు సిద్దిపేట జిల్లా చేర్యాల్లో వైష్ వరుణ్ గార్డెన్స్ లో వివాహానికి హాజరైన దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మరియు రాష్ట్ర చైర్మన్ బొజ్జ యాదగిరి, నూతన వధూవరులను రాజు, గీత ను ఆశీర్వదించి అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,వారితోపాటు యొక్క కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ రాకేష్, దళిత జన ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్లు స్వాధీనం



అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ ఫర్హానా తబస్సం, శశాంక్ అనే వ్యక్తులు సిద్దిపేట పట్టణంలో నెల రోజుల క్రితం ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ ను మరియు ఐ ఎం ఈ ఐ నంబర్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరిగింది. ఆదివారం రోజున న ఫోను దొరికిన అతని వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించడం జరిగింది.ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీ ఈ ఐ ఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని,తద్వా రా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

# మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట

**మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే**

**మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి**

**మౌనం వీడితే మహిళా గెలిచినట్లే, మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు**

**సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి**

అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది ఫిబ్రవరి నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు,బాలికల కు భద్రత, భరోసా జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా ఈవెటీజర్స్ 42 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. 42 ఈ పెట్టి కేసులు, నమోదు చేయడం జరిగింది.హాట్స్పాట్ 36 షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 245 సార్లు సందర్శించడం జరిగింది.షీ టీమ్స్ 53 వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.

సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్ల వారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది.సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో,, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాల పై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ



రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు.ఎల్లవేళలా అందుబాటు లో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు. ఫోక్సో, లైంగిక వేధింపుల గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తు న్న భరోసా సెంటర్ మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిండంతో పాటు, వారికి భరోసా కేంద్రం, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుంది.భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457 -293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లోలి గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు ఫిబ్రవరి నెలలో 22 ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 20 కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవా లని మహిళలకు సూచించారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



అక్షర విజేత సిద్ధిపేట

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చిన్నకోడూర్ మండలం రామునిపట్ల శివారులో రాజీవ్ రహదారిపై చోటు చేసుకుంది. సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లికి చెందిన వెంకట్ రెడ్డి బైక్పై రామునిపట్ల వైపు నుంచి ఇబ్రహీంనగర్ వెళ్తున్నాడు. ఈ క్రమంలో వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు బైక్ను ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన వెంకట్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు డి.సీ.పీ (అడ్మిన్) బస్వారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు నిర్వహించారు. నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ ఆదేశాల మేరకు దుద్దిళ్ల శ్రీపాదరావు ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వరెడ్డి మాట్లాడతూ మూడుసార్లు శాసనసభ సభ్యులుగా ఎన్నికై,శాసనసభ స్పీకర్ గా పని చేశారని తెలిపారు. ఆయన ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే వారన్నారు. 1999 ఏప్రిల్ 13 సంవత్సరంలో మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్ళి వస్తున్న సమయంలో మార్గమధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సలైట్లు ఆపి ఆయనతో




మాట్లాడాలని చెప్పి,లోపలికి తీసుకెళ్లి తుపాకీతో కాల్చి చంపారని తెలిపారు. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకుడిని హతమార్చిన మావోయిస్టులపై విమర్శలు గుప్పుమన్నాయన్నారు. ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పీ (ఏ.ఆర్) రాంచందర్ రావు,ఆఫీసు సూపరింటెండెంట్ శంకర్, ఆర్ఐ (వెల్ఫేర్) శ్రీనివాస్,పోలీస్ కార్యాలయం సిబ్బంది,సి.సి. ఆర్.బి సి.ఐ సతీష్,సిబ్బంది,సి.ఎస్బి,ఆర్.ఎస్.ఐ నిషిత్,ఐటి కోర్,పోలీస్ కంట్రోల్ రూం,సెంట్రల్ కంప్లైంట్ సెల్,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో వ్యక్తి మృతి

**సూసైడ్ నోట్ ఆధారంగా ఇద్దరిపై కేసు నమోదు**

అక్షర విజేత, చొప్పదండి:

చొప్పదండి గ్రామానికి చెందిన కట్ల రమేష్ తండ్రి వెంకటేశం 45 సంవత్సరాల పద్మశాలి అను వ్యక్తి 2017 సంవత్సరంలో గౌడ లచ్చయ్య గౌడ రమేష్ ల వద్ద చొప్పదండిలోని మూడు షటర్ల కొనుగోలు గురించి భయాన చేసుకుని సుమారు 48 లక్షల వరకు కట్ల రమేష్, గౌడ లక్ష్మయ్య మరియు రమేష్ లకు ఇవ్వడం జరిగింది 7 సంవత్సరాలు అయినా కూడా అట్టి ప్రాపర్టీని కట్ల రమేష్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేసినారు ఇదే విషయం మనసులో పెట్టుకొని బాధపడుతూ, కట్ల రమేష్ క్యాన్సర్ బారిన పడినాడు ఆదివారం సుమారు 11 గంటల సమయంలో కట్ల రమేష్ మరణించినాడు తన చావుకు కారణం గౌడ రమేష్ అతని తండ్రి గౌడ లక్ష్మయ్య అని రాసి ఉన్న కాగితాన్ని కుటుంబ సభ్యులు గుర్తించినారు ఇట్టి మరణం పై మృతుని భార్య కట్ల శ్రీలత పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా పైన తెలిపిన ఇద్దరు వ్యక్తుల పైన కేసు నమోదు చేసినట్లు చొప్పదండి ఎస్సై జి అనూష తెలిపారు

# ఘనంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి రథోత్సవం

అక్షర విజేత గజ్వేల్ :



సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం అంగడి కిష్టపూర్ గ్రామంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి స్వామి రథోత్సవం శివనామ స్మరణతో భజన పాటలతో గ్రామంలోని పురవీధుల చుట్టూ శోభాయాత్ర నిర్వహించి అనంతరం దేవాలయం వరకు కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ఉమమహేశ్వర స్వామి ఊరేగింపు ప్రతిమలకు గ్రామ ప్రజలు ఇంటికో రాగి బిందెల నీళ్లతో గంగ స్థానం చేయించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు గుండం పట్ల వెంకట నరసింహ శర్మ మాట్లాడుతూ సుమారు కాకతీయుల కాలంలో మన ఆలయాన్ని భక్తులతో నిర్మింప చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. జరగబోయేటటువంటి సేవా కార్యక్రమాలు స్వామి వారి సేవలకు ఎలాంటి లోటు పాట్లు రాకుండా అప్పటి రాజుల కాలం నుండి జాగిరిదారులు, గ్రామ పెద్దలు ఏర్పాటు చేసినటువంటి స్వామివారికి సేవా కైంకర్యాల కోసం భూమిని ఇప్పించడం జరిగిందన్నారు. సుమారు మూడు ఎకరాల పైగా భూమి కొండపోచమ్మ ప్రాజెక్టులో పోయిందని దానికి పరిహారం ఇంతవరకు ఇవ్వలేదని, అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆలయ భూమి పరిహారం అందజేస్తే శిథిలావస్థలో ఉన్న ఆలయం పునర్ నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుందని వారు కోరారు. వచ్చేటటువంటి కాకతీయుల కాలం నాటి నుండి ప్రతి ఏటా స్వామి వారి పంచాయినిక బ్రహ్మోత్సవాలు ఐదు రోజులగా అంగరంగ వైభవంగా దిగ్విజయంతో జరుపుకుంటున్నామన్నారు. శివరాత్రి పర్వదినం మొదలుకొని గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ బల్లి శ్రీనివాస్ ,గ్రామ పెద్దలు, ఒక చక్కటి ప్రణాళిక ఏర్పాటు చేసుకొని స్వామివారి సేవా కార్యక్రమాలు చేసుకోవాలనేది నిర్వహిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బల్లి శ్రీనివాస్,వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ ,ఆలయ కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, దుద్దెడ నర్సింలు, కుమ్మరి లక్ష్మణ్ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివ కేశవ ఆలయంలో లలిత సహస్ర శివ చాలీసా హనుమాన్ చాలీసా పారాయణాలు

సాయిమహిళా సేవా సమితి ఆధ్వర్యంలో



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణంలోనిశివకేశవ ఆలయ బ్రహ్మోత్సవాలలో బాగంగా. సాయి మహిళా సేవా సమితి ప్రధాన సభ్యులు దండె లావణ్య ఆద్వర్యంలో లలితా సహస్ర, శివచాలీసా, హనుమాన్ చాలీసా పారాయణములు సేవా సమితి బృందం పారాయు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రోజు ఆలయ ఆవరణలో తిరిగే షామియాలో పాల్గొని అనంతరం శివునికి పుష్పాభిషేకం లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు జనగామ సత్యనారాయణ, సింహాచలం మురళి, రాఘవులు సేవా సమితి బృందాని అభినందించి ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు దండె రమాదేవి, దండె జమున, కొత్తూరి స్వతంత్ర భారతి, సిరిపురం సుజాత,దూస శారధ,అరుణ, కొంజర్ల లీలా, దండె కావ్య, సిరీపురం లక్ష్మి, మంద విజయ గుర్రం విజయలక్ష్మి, చంద్రకళ, రమా, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసమాజ్ పార్టీ చిగురుమామిడి మండల కార్యవర్గం నియామకం

అక్షర విజేత: చిగురుమామిడి



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షునిగా సుందరగిరి గ్రామానికి చెందిన ఏనుగందుల అనిల్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్ తెలిపారు.

ఆదివారం మండలంలోని సుందరగిరి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షుడిగా ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జేరిపోతుల అనిల్ ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులుగా బోయిని శ్రీకాంత్, జిల్లెల్ల సురేష్, కార్యదర్శులుగా జేరిపోతుల వెంకటస్వామి,జిల్లెల నవీన్, కార్యదర్శిగా ఎనగందుల తిరుపతిలను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా పైసా రాజ్ కుమార్,గణేష్,కొంకట రమేష్,అందే సాగర్,కోల శ్రీనివాస్,బొట్ల సతీష్,గాదెపాక ప్రశాంత్, వంతడుపుల హరీష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఏనుగందుల అనిల్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మండల బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడు, జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే,సాహు మహారాజ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,కాన్షిరాముల పోరాటాన్ని కొనసాగిస్తానని తెలిపారు. మండలంలో పార్టీని క్షేత్రస్థాయిలో నిర్మించడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ధర్మసమాజ్ పార్టీ పేదల రాజ్యాన్ని స్థాపించ బోతుందని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా వరదబట్టు వేణు రాజ్ నియామకం

అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి



ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరదబట్టు వేణు రాజ్ నియామయ్యారు. ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న వేణురాజ్ రాష్ట్ర కమిటీలో నియామకమైన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేణు రాజ్ విలేకరులతో మాట్లాడుతూ ఈ గత 7 సంవత్సరాలుగా జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా అనేక విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా జిల్లా, రాష్ట్రస్థాయిలో విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేసిన నా కష్టాన్ని గుర్తించి ఈరోజు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఇంచార్జ్ లు మహమ్మద్ ఫహద్ , ప్రతీక్ సింగ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి, అలాగే నా నియామకానికి కృషి చేసిన జిల్లా కాంగ్రెస్ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నియమించిన జిల్లా ప్రధాన కార్యదర్శిలలో నాకు మొదటి ప్రాధాన్యత కల్పించడంతో నా మీద మరింత బాధ్యత పెరిగిందని జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా ఎలాగైతే విద్యార్థి సంఘం బలోపేతానికి కృషి చేశానో, అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా శక్తివంచన లేకుండా అహర్నిశలు విద్యార్థి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అలాగే నా ఈ ప్రయాణంలో నాకు సంపూర్ణ మద్దతు తెలిపి నాకు సహాయ సహకారాలు అందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు , నాతోటి జిల్లా కమిటీ ఎన్ ఎస్ యు ఐ సభ్యులకు,నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# వర్గీకరణ లోపాలను సవరించి అమలు చేయాలి

## ఈ నెల 4 నుంచి డప్పులతో ర్యాలీ
## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి

అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పీ , అనుబంధ సంఘాల జిల్లా సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 ఏండ్లుగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు ఉద్యమాలు చేస్తున్నారన్నారు. ఎందరో మాదిగ అమరవీరుల త్యాగాల వల్లె నేటి వర్గీకరణ అనేది సమాజం గమనించిందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణను స్వాగతిస్తున్నాం కానీ రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణలో లోపాలు ఉన్నాయని వాటిని సవరించి శాస్త్రీయంగా రిజర్వేషన్లు అన్ని కులాలకు పంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ డిమాండ్ కు తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ జస్టిస్ షమిం అక్తర్ గడువును నెల రోజులు పెంచడం జరిగిందని, కానీ మాదిగలు ఈ సమయంలో అప్రమత్తంగా ఉండాలని మంద కృష్ణ మాదిగ ఈ నెల 4 నుంచి 10 వరకు కార్యాచరణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యాచరణను తుచ తప్పకుండా అమలు చేయాలని పిలుపునిచ్చారని, మాదిగ సమాజం కొంత మంది మాదిగ ద్రోహులను గమనించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలను మోసం చేసే పనిలో ఉందని,జస్టిస్ షమిం అక్తర్ మాదిగ,మాదిగ ఉప కులాలకు ఇచ్చిన 9 శాతం న్యాయమే అని మాదిగలకు మోసం చేసే కుట్రకు తెరలేపిందని,దీని కోసం కొంత మంది మాదిగ ద్రోహులను చేరదీసి మాదిగల మహాత్ముడు అయిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మీద అవాకులు చెవాకులు పేలేలా ఒత్తిడి చేస్తుందని, దీనిని గమనించి మాదిగలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజులలో రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి మాదిగ, ఎంఎంఎస్,జాతీయ నాయకులు యమున మాదిగ,గంధమల నాగభూషణం మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగరీ భూమన్నా మాదిగ,ఉపాధ్యక్షులు రొడ్డ ప్రవీణ్ మాదిగ,ఆకారం రమేష్ మాదిగ,?వినోద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి మాజీమంత్రి పరామర్శ



అక్షరవిజేత మామడ

మండలం లోని వాస్తాపూర్ గ్రామం లోని గంగారాం పటేల్ భార్య సీతాబాయ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతోష్,రాందాస్,లింగు సీతారామ్, భాస్కర్, పాకాల రామచందర్ వెంట ఉన్నారు.

# సాయిరెడ్డి నవీన్ రెడ్డి గృహ ప్రవేశం లోపాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

అక్షర విజేత గజ్వేల్:



కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గృహ ప్రవేశ కార్యక్రమనికి హాజరు అయ్యారు. సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల కేంద్రంలోని సాయిరెడ్డి నవీన్ రెడ్డి గృహ ప్రవేశానికి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలేష్ గౌడ్ మార్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తండా కనకయ్య గౌడ్ పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుమల్ రెడ్డి,మార్కుక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి జితేందర్ రెడ్డి,పాములపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్రాంతి కుమార్ హాజరు అయ్యారు. గృహప్రవేశానికి వచ్చిన నాయకులను నవీన్ రెడ్డి ఆప్యాయంగా పలకరిస్తూ వారిని శాలువాతో సత్కారించి దేవుని ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో బోయిని లక్ష్మన్, నరేష్ బాబు,కాంగ్రెస్ నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు

# ఆకర్షిస్తున్న ఐదు అడుగుల పొడవున్న పొట్లకాయ

**అక్షర విజేత, గణపురం:**



గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో ఐదు అడుగుల పొట్లకాయ అందర్నీ ఆకర్షిస్తుంది. నగరంపల్లి గ్రామానికి చెందిన ముప్పిడి రవీందర్ రెడ్డి ఇంటి ఆవరణలో మొలచిన పొట్ల చెట్టుకు భారీగా ఐదడుగుల ఎత్తులో పొట్లకాయ పెరిగి అందర్నీ ఆకర్షిస్తుంది. దీంతో గ్రామంలోని ప్రజలు పొట్లకాయను చూసేందుకు ఆసక్తికనబరుస్తున్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా పొట్లకాయ భారీగా పెరగడంతో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పొట్లకాయను చూసేందుకు తరలి వస్తున్నారని ఇంటి యజమాని తెలిపారు.

# కన్నుల పండువగా పార్వతీ పరమేశ్వర కల్యాణమహోత్సవం

**బి-వైభవంగా బండ్ల ఊరేగింపు**
**బిగురుపాదగుట్ట శివాలయంలో ప్రత్యేక పూజలు**
**-హాజరైన ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**





పెద్దశంకరంపేట పట్టణం శివారులో కట్టమైసమ్మ గురుపాదగుట్ట శివాలయం ఆవరణలో వేదబ్రాహ్మణ పండితుల మంత్రోచ్చరణలతో మరోవైపు మంగళవాయిద్యాల చప్పుళ్లతో పార్వతీ పరమేశ్వర కల్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం ఆలయకమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు కన్నుల పండువగా నిర్వహించారు. పలువురు గ్రామ పెద్దలు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కల్యాణోత్సవ మండపాన్ని రకరకాల పూలతో, అరటి మట్టెలతో అందంగా అలంకరించారు. పార్వతీ, పరమేశ్వరుడి ఉత్సవ విగ్రహాలకు వేద బ్రాహ్మణంచే కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. వేదబ్రాహ్మణులు శివపార్వతుల కళ్యాణ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరళివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు. అభిషేకాలు నిర్వహించారు. ఆయా గృహాలనుంచి బక్తులు తరళివచ్చి స్వామివారికి నైవేద్యాలు, ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నాడు. ఇక్కడ శివపార్వతుల కల్యాణం నిర్వహించడంతో పట్టణంలోని ఆయా కాలనీల నుంచి భక్తులు. మహిళలు పెద్ద ఎత్తున వచ్చారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**వైభవంగా బండ్ల ఊరేగింపు**

గురుపాదగుట్ట శివాలయం జాతర ఉత్సవాల్లో భాగంగా ఎడ్లబండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు శివాలయం చుట్టూ ఐదు ప్రదక్షిణల బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకటలాడింది. ఈ సందర్భంగా ఎడ బండ్లకు వివిధ రకాల చీరలతో, రంగు రంగుల కాగితాలతో దేవతామూర్తుల క్యాలెండర్లను ఎడ్లబండ్లపై అతికించి అందంగా అలంకరించరు. ఉదయం వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు, అభిషేరాలు నిర్వహించారు. పేట ప్రజలు శివాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు అన్నదానం, మంచినీటి వసతి ఏర్పాటు చేశారుహాజరైన ఎమ్మెల్యే సంజీవరెడ్డి కళ్యాణ మహోత్సవానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

# ప్రభుత్వాల నిరంకుశ ధోరణిని ఎదిరించాలి

**అక్షర విజేత గజ్వేల్:**

గజ్వేల్ లో టిపిటిఎఫ్ నిర్వహించిన విద్యా సదస్సులో ప్రొఫెసర్ కాశీం పాల్గొని సంక్షేమ కాలంలో మేధావుల పాత్ర అన్న అంశంపై ప్రసంగించారు. సంక్షోభ కాలంలో ఎన్ని అణచివేతలు ఎదురైనా సమాజ శ్రేయస్సుకు పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. భారతదేశం అన్ని మతాలు, కులాలతో సమైక్యతతో కలగలిసిన ప్రజల నివాసమని దేశ ఉపాధ్యాయులు, మేధావులు ప్రజల అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు .ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ మేధావులు ప్రజలను చైతన్య పరుస్తూ ప్రభుత్వాలను అవసరమైనప్పుడు ప్రశ్నిస్తూ ఉండాలని పేర్కొన్నారు. టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యను ప్రైవేటుపరం చేసే ఆలోచనలను , ప్రయత్నాలను మానుకొని ప్రభుత్వ పాఠశాలను మరింత బల పడేటట్లు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ , ప్రధాన కార్యదర్శి తిరుపతి, జోన్ కన్వీనర్ జే.శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి , ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు ప్రకాష్ రావు, ఏపీటీఎఫ్ పూర్వాధ్యక్షులు ఏ.నరసింహారెడ్డి, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.రామచంద్రం, వై.అశోక్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవీవిరమైన పొందిన ఉపాధ్యాయుడు బి రాజులును ఘనంగా సన్మానించారు.




# మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి విమర్శించడం తగదు

**టిడిపి నుండి తన్ని తరిమేస్తే... కాంగ్రెస్ లో రాజకీయ బిక్ష పెట్టిన నర్సారెడ్డిని విమర్శించడం సిగ్గుచేటు**
**తల్లిపాలు తాగి తల్లి రొమ్ము గుద్దే నేతలు నాయిని యాదగిరి, మద్దూరి మల్లారెడ్డి, శ్రీనివాస్ గుప్త**
**అవినీతి, అక్రమ దందాపై వారు మాట్లాడ దెయ్యాలు వేదాలు వల్లించినట్లే అనిపిస్తోంది**



**అక్షర విజేత గజ్వేల్:**

విలేకరుల సమావేశంలో గజ్వేల్ కాంగ్రెస్ నేతల ఆగ్రహం నాయిని యాదగిరిని టిడిపి నుండి తన్ని తరిమేస్తే కాంగ్రెస్ పార్టీలో రాజకీయ బిక్ష పెట్టిన డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను సహించేది లేదని గజ్వేల్ కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, లింగారావు, కిష్టాగౌడ్, మాజీ ఎంపీపీ మోహన్, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవీందర్ గుప్త , సీనియర్ నాయకులు న్యాయవాది సాజిద్ బేగ్ తదితరులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజకీయ లబ్ధి, నామినేటెడ్ పదవుల కోసం పాకులాడుతున్న నాయిని యాదగిరి, మద్దూరి మల్లారెడ్డి, శ్రీనివాస్ గుప్త లాంటి వ్యక్తులకు పదవులు కట్టబెట్టిన నర్సారెడ్డిని విమర్శించడం తగదని, వారు గత చరిత్ర గుర్తు చేసుకుంటే బాగుంటుందని హితవు పలికారు. కనీసం కౌన్సిలర్ గా గెలవని నాయిని యాదగిరి గజ్వేల్ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు సృష్టిస్తూ పక్క పార్టీల వైపు చూస్తుండడంతో ఆయనను పక్కన పెట్టినట్లు స్పష్టం చేశారు. 100 ఎకరాల వంశపారంపర్య ఆస్తులను రాజకీయాల కోసం నర్సారెడ్డి ఖర్చు చేయగా, 10 ఏళ్ల కెసిఆర్ ప్రభుత్వ హయాంలో వీరు ఎక్కడ దాక్కున్నారని నిలదీశారు. 2014 ఎంపీ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ఇన్చార్జిగా మాజీ మంత్రి గీతారెడ్డి, ప్రస్తుత సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ వంశి చ%శీ%ద్ రెడ్డి స్వయంగా మద్దూరి మల్లారెడ్డితో మాట్లాడగా, ఆయన చేతులెత్తేసిన విషయం గుర్తుకు తెచ్చుకోవాలని స్పష్టం చేశారు. నయా పైసకు పనికిరాని అనిల్ రెడ్డి, మనోహరాబాద్ మల్లారెడ్డి, గోపాల్ రావు వంటి వ్యక్తులు మాట్లాడడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా అనిపిస్తోందని ఎద్దేవా చేశారు. టిడిపి పార్టీతో అంటగాగిన ఈ నేతలు ప్రస్తుతం పార్టీలో కోవర్టులుగా పనిచేస్తూ చిచ్చు పెడుతున్నట్లు తెలిపారు. 2014 మున్సిపల్ ఎన్నికల్లో నాయిని యాదగిరి ఆడిన రాజకీయ క్రీడ పార్టీని భ్రష్టు పట్టించగా, ఆయనకు పార్టీ బాధ్యతలు అప్పగిస్తే ఎవరిని ఎదగనీయకుండా, అణగద్రొక్కినట్లు చెప్పారు. అంతేగాకుండా పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డికి వెన్నుపోటు పొడుస్తూ మున్సిపల్ ఎన్నికల లక్ష్యంగా ఇతర పార్టీల వైపు చూస్తున్నట్లు విమర్శించారు.గత 10 ఏళ్ల కాలంలో నాయిని యాదగిరి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ పార్టీకి చెడ్డ పేరు తెచ్చినట్లు తెలిపారు. గజ్వేల్ పట్టణంలో పలువురిని బెదిరించి ఆస్తులు కూడబెట్టుకున్న నాయిని

యాదగిరి 12వ వార్డు ఉప ఎన్నికల్లో పోటీ చేసి చేతులెత్తేయగా, ఎన్నికల ఖర్చును ఎవరు భరించారో గుర్తుకు తెచ్చుకోవాలని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా నామినేటెడ్ పోస్టులను డబ్బులకు అమ్ముకుంటున్నట్లు చేస్తున్న దుష్ప్రచారం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎక్కడైనా తాము ప్రమాణానికి సిద్ధమని ప్రకటించారు. కేవలం గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసమే నాయిని యాదగిరి కొత్త నాటకానికి తెర లేపగా, ఓసి కేటగిరిలో ఆయన ఆ పదవిని ఎలా ఆశిస్తారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ద్వారా పదవులు పొంది నాయకులుగా చలామణి అవుతున్న పలువురు నేతలు పద్ధతి మార్చుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. నాయిని యాదగిరి పార్టీకి తెస్తున్న చెడ్డ పేరు, వెన్నుపోటు రాజకీయాలను ఆధారాలతో పార్టీ అధిష్టానం దృష్టికి తెస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు భాస్కర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, డాక్టర్ వహీద్, సమీర్, జంగం రమేష్ గౌడ్, గుంతుకు శ్రీను, శివారెడ్డి, నీల శ్రీనివాస్, అంజద్, గోపాల్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ యాదగిరి, బాల్ రెడ్డి, కిషన్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, అజహర్ తాండ కనకయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు

**రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అక్రమ రవాణా నివారణ గురించి, వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది**
**జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 83 నమోదు చేయడం జరిగింది**
**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్**





**అక్షర విజేత సిద్ధిపేట**

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారులపై ఆదివారం రోజు సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 83 నమోదు చేయడం జరిగింది,రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బంది